

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,4 జూన్ 2025

8 పేజీలు


### మహిళల ఆర్థికాభివృద్ధికి చిరునామ

## ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు

- నిడదవోలులో పేదింటి మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
-మహిళామణులకు ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన కల్పించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు ఏర్పాటు
-స్వయం ఉపాధితో మహిళలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్న మంత్రి
-90 రోజుల శిక్షణలో ప్రతి రోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మంత్రి దుర్గేష్ సూచన
-3 నెలల శిక్షణ పూర్తయిన అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తామని వెల్లడి
-నియోజకవర్గంలో 540 మంది మహిళలు కుట్టు మిషన్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపిన మంత్రి దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** ఆర్థికంగా వెనకబడిన పేదింటి మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం తద్వారా ఆర్థిక భరోసా అందించాలన్న సమున్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రికందులదుర్గేష్ తెలిపారు. మంగళవారం నిడదవోలు మండల పరిషత్ కార్యాలయము నందు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్,ఈడబ్ల్యూఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం (టైలరింగ్) ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళామణులకు ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన కల్పించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు ఎ

- తరువాయి 2లో..

## కాకినాడ నగర అభివృద్ధికై విజన్-2029 యాక్షన్ ప్లాన్

### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర- 2047 లక్ష్య సాధనలో భాగంగా కాకినాడ నగర అభివృద్ధికై కాకినాడ నగర విజన్ యాక్షన్ ప్లాన్ 2029 రూపొందించడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జగన్నాథపురం నందు సిటీ ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను చేరుకునేందుకు, జిల్లా వృద్ధి రేటు15 శాతానికి పెంచేందుకు అధికారులు కృషి చేయడం జరుగుతుందని, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత వంటి విధానాలతో తాజా విజన్ రూపొందించడం జరిగిందని, 2029 నాటికి కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి కాకినాడ నగరం

- తరువాయి 2లో..



## సోలార్ రూఫ్‌టాప్ ప్యానల్ ఏర్పాటుకు అధికారులు, బ్యాంకర్లు చొరవ చూపాలి

- ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య సాధనకు నూరు శాతం కృషి చేయాలి
- ప్రక్రియ సజావుగా సాగేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- పీఎం సూర్య ఘర్ పథకం సమీక్షలో అధికారులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు అధికారులు, బ్యాంకర్లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు, రిజిస్ట్రేషన్ పురోగతి, డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి రుణాలు మంజూరు, దరఖాస్తు పరిశీలనకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఏపీఈపీడీసీఎల్, డీఆర్డీఏ,లీడ్ బ్యాంక్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పీఎం సూర్య ఘర్ పథకం పురోగతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నందున జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులందరికి సకాలంలో సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసేలా బ్యాంకర్లు ప్రత్యేకచొరవ చూపాలని

- తరువాయి 2లో..

### వెన్నుపోటుకు గొడ్డలి వేటుకు

## బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి

-నమ్ముకున్న కుటుంబాన్ని, అందలమెక్కించిన కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రిని చేసిన అన్ని వర్గాలను నమ్మించి వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి
-జగన్‌పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ వైసీపీ నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఎద్దేవా చేస్తూ ఈ రాష్ట్రంలో నిజమైన వెన్నుపోటుదారుడు, గొడ్డలి వేటుదారుడు ఉన్నారంటే అది ప్రతిపక్ష హోదా కూడా లేని ప్రతిపక్ష నాయకుడు పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. జగన్ కుటుంబమే వెన్నుపోట్లు పొడుస్తూ అందలమెక్కిందని



తన తాత రాజారెడ్డి తనకు ఆశ్రయం కల్పించిన వ్యక్తిని అంతమొందించి కోట్లాది రూపాయల మైన్స్ దోచుకున్నారని, ఒక పంచాయతీ

- తరువాయి 2లో..

### ఏడాది కూటమి ప్రభుత్వంలో

## అభివృద్ధి సంక్షేమం..

- ప్రతిపక్షంగా వైకాపా విఫలం
- కాకినాడ టీడీపీ జిల్లా అధ్యక్షులు నవీన్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ నేతృత్వంలోని ఏర్పడిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచిందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ప్రతిపక్షంగా ఉన్న వైకాపా సరైన పాత్రను పోషించలేక రాష్ట్ర ప్రజల నుంచి చీత్కారంనకు గురైందని చెప్పారు. మంగళవారం కాకినాడలోనిజిల్లాటీడీపీ కార్యాలయం లో జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నాటికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందని ఈ యాడాదిలో 3వేలు ఉన్న పింఛను 4వేలకు పెంచామని, అలాగే రోడ్లు గుంతలుమూసిప్రజారవాణాను మెరుగుపరచ మన్నారు. 1634 పోస్టులకు డీఎస్సీ తీసుకునేందుకు సిద్ధమైందని, మత్స్యకారులకు 20 వేల రూపాయలు సహాయం, ప్రతినెలా ప్రభుత్వ

- తరువాయి 2లో..

## మహిళల ఆర్థికాభివృద్ధికి చిరునామ

# ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు

మొదటిపేజి తరువాయి

నిచేస్తాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. 90 రోజులపాటు అందించే ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంచుకోవాలని తద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలని, కుట్టు మిషన్ నేర్చుకున్న ప్రతి మహిళలకు చేతి నిండా పని ఉండాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. సృజనాత్మకతకు పదునుపెడితే మహిళలకు మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి దుర్గేష్ సూచించారు. ప్రభుత్వం తరపున ప్రతి మహిళకు సరైన సహకారం, ఆసరా, భరోసా అందిస్తామని, వారి ఆదాయం పెంపుకు కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా 3 నెలల పాటు అందించే శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఈ కేంద్రాల్లో కుట్టుమిషన్ సక్రమంగా నేర్పడం, తదనుగుణంగా మహిళలు నేర్చుకోవడం ద్వారానే ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతుందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన దాదాపు 496 మందికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తే నిడదవోలులో మాత్రం తాము 540 మందికి అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఇంటి బాధ్యతలతో పాటు పిల్లల సంరక్షణ చేపడుతున్న మహిళలకు కుట్టు శిక్షణ నేర్చుకోవడం ద్వారా వారి ఆదాయం మెరుగుపడటమే కాక బంగారు భవిష్యత్ ను తీర్చిదిద్దుకునే అవకాశం కలుగుతుందన్నారు. భర్తకు ఆదాయంలో తోడు అందించినట్లవుతుందన్నారు. ఈ పథకం సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మహిళలు స్వయంకృషితో తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగిఇతరులకుఉపాధి కల్పిచేందుకు దోహదపడుతుందన్నారు. రతన్ టాటా స్ఫూర్తితో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుండి ఒకరిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసి తద్వారా ఆయా కుటుంబాలను బాగు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా మంత్రి వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు కొయ్యే సూర్యారావు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల ఎంపీడీవోలు, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల తహిసిల్దార్లు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, నిర్వాహకులు తిరుమల్ల భాగ్యలక్ష్మీ, పెండ్యాల ఎంపీటీసీ వాకా శ్రీను, కూటమి నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, నియోజకవర్గ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు గొడ్డలి వేటు పేటెంట్ జగన్‌దే

### – శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ, మేజర్‌న్యూస్** : వైసిపి ప్రభుత్వ హయాంలోని వరుస కుంభకోణాలు బయట పడుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వైసిపి అధినేత జగన్ రెడ్డి ప్రజాదృష్టిని మళ్లించడానికి ధర్నాలు ఆరోపణలు చేస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి తన తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిచి తన పరిపాలనలో ఏడాదిలో 10 శాతం హామీలు అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో 70% హామీలను నెరవేర్చడం జరిగిందని, బీసీ సమాజికవర్గానికి చెందిన బైరటీస్ యజమాని జింక వెంకట నరసయ్యను అంతమొందించి అతని మైన్ కబ్జా చేసిన ఘనత జగన్ తాత రాజారెడ్డిదని, కాంగ్రెస్ పార్టీను అడ్డం పెట్టుకుని లక్షల కోట్ల రూపాయలు సంపాదించి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన జగన్ వైసిపిని స్థాపించారని, శివకుమార్ స్థాపించిన వైసీపీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచారని, ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలి పోటుతో హత్య చేసినవారిని కాపాడుతూ బాబాయ్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని, మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరితమైన నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలను హరించారని, మెగా డీఎస్సీపై మాట తప్పి నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. అన్నా క్యాంటీన్ రద్దు చేసి కార్మికులు పేద ప్రజలను ఆకలితో ఉంచడం నిజం కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో 70 శాతం హామీలు నెరవేర్చమని, అన్న ఎన్టీఆర్ ఇచ్చిన 30 రూపాయలు పెన్షన్ను గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ 2 వేల రూపాయల పెన్షన్ అందించి కూటమి ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన పెన్షన్ను ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే రూ.4 వేల పెన్షన్ పెంచి అమలు చేశామని, 16,347 డీఎస్సీ పోస్టులపై మొదటి సంతకం చేసి మొదటి మాట నిలబెట్టుకున్నామన్నారు. రూ.2684 కోట్ల రూపాయలతో దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అధికారం చేపట్టిన వెంటనే రూ.1200 కోట్లతో 20 వేల కిలోమీటర్ల రోడ్లపై గుంతలు పూడ్చి రోడ్లు బాగు చేసామని వర్షాలువల్ల పాడైన రోడ్లను మరమ్మత్తులు చేస్తున్నామని మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోని రద్దుచేసి మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందించామన్నారు. 203 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి 21 దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చెత్తపన్ను రద్దు చేశామని, ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు రూ.47,456 కోట్లు కేటాయించి నాయిబ్రాహ్మణులకు 25వేల రూపాయల వేతనం పెంచామని, చేనేతలకు జీఎస్టీ రద్దుచేసి పవర్ లూమ్స్ 500 యూనిట్ల, హ్యాండ్లూమ్స్ కు 200 ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70% హామీలను నెరవేర్చిన ప్రభుత్వ మరొకటి లేదన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా సరా వేగంతో అభివృద్ధి చేస్తూ త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తు సంక్షేమం అభివృద్ధి సమపాలనలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. జగన్ వెన్నుపోటు రాజకీయాలు ధర్నాలు ప్రజలు గమనిస్తున్నారని జగన్ ముఠా దుష్ప్రచారాలు కుట్రలు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు.

## కాకినాడ నగర అభివృద్ధికై విజన్-2029 యాక్షన్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధికై కృషి చేయడం జరుగుతుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సుధాకర్, ఎస్.ఇ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, సివిఎపి టీమ్ సుష్మ, సూర్య కుమారి, సాయి పూజ, దేవిక, శాలిన తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడను మర్యాదపూర్వకంగా కలిసిన బదిరెడ్డి..

ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ పొలిట బ్యూరో సభ్యులు సభ్యులుముద్రగడ పద్మనాభం ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ముద్రగడ గిరి ఆశీస్సులలతో స్టేట్ యువజన విభాగం సెక్రెటరీ గా నియమితులైన సందర్బంగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబుని మంగళవారం కిర్లంపూడి అయిన స్వగృహంలో మర్యాదపూరకంగా కలిసిన బదిరెడ్డి గోవిందు. ఏలేశ్వరం పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు దేగ చంద్రమౌళి, పేకల జాన్, జేవియర్ ట్రస్ట్ చైర్మన్ జువ్విన వీర్రాజు ఏలేశ్వరం పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు లోగీస్ శేఖర్, ఏలేశ్వరం ఆర్ టి ఐ వింగ్ అధ్యక్షులు దత్తి రాజా, బంగారు రాజు, రౌతు శ్రీను, చందక్ శేషు, రేపాక నవీన్ కుమార్, వైయస్సార్సీపి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కె.రాధకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ మేజర్‌న్యూస్** : నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.రాధ సిద్ధాంత వ్యాసం 'ఎనర్జీ ఎఫీషియంట్ అండ్ సెక్యూర్డ్ విఎల్ఎస్ఐ ఆర్కిటెక్చర్ ఫర్ డిఎస్ఆర్సి అప్లికేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది.

కె.రాధ తన సిద్ధాంత వ్యాసాన్ని గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఏ.వి.ఎన్.తిలక్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## సోలార్ రూఫ్‌టాప్ ప్యానల్ ఏర్పాటుకు అధికారులు, బ్యాంకర్లు చొరవ చూపాలి

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టరు బ్యాంకర్లకు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య సాధనకు నూరు శాతం కృషి చేయాలని ఆయన తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు బ్యాంకర్ల ద్వారా రుణం మంజూరు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారించడం జరుగుతుందన్నారు. ఇందకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వారం వారం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రక్రియ సజావుగా సాగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై లబ్ధిదారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మండలం/ పట్టణాల వారిగా సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే వేండర్స్ ను డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది సమన్వయం చేసుకొని ఆయా గ్రామ, పట్టణాల్లో లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, డీఆర్డీఏ పీడి జీ శ్రీనివాసు రావు, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, వివిధ శాఖల బ్యాంకర్లు, మండలాల ఏపీవోలు, ఆర్పీలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు గొడ్డలి వేటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి

మొదటిపేజి తరువాయి

సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు రాజకీయ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్ రెడ్డి అని అన్నారు. కేవలం ఆస్తి కోసం తన సొంత తల్లిని చెల్లిని బయటికి గెంటేసిన వ్యక్తి జగన్ అని తనను ఎత్తుకు పెంచిన సొంత బాబాయిని హత్య చేయించిన వ్యక్తులను కాపాడి సొంత బాబాయిని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఈ జగన్ రెడ్డి అన్నారు. నమ్మి ఓట్లు వేసిన అన్ని వర్గాలను మోసం చేసి ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కిన వ్యక్తి జగన్ రెడ్డి అని, ఆడపడుచులకు మద్యనిషేధం ఏమైందని, యువతకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ఐదు సంవత్సరాలలో ఎప్పుడైనా విడుదల చేసేవాని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి నిన్ను నమ్మిన అన్ని వర్గాలను మోసం చేశావన్నారు. సంవత్సర కాలంలోనే 60 శాతం హామీలను అమలు చేసి సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఒక నిబద్ధతతో పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై నీ కుట్రలు సాగవు. జగన్ రెడ్డి నీకు సవాల్ విసురుతున్నాను నువ్వు మా నాయకుడితో కాదు నాతో చర్చకు రా నేను సిద్ధం నేను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం మచ్చలేని నాయకుడిగా నేనున్నాను15 సంవత్సరాలనీ రాజకీయ జీవితంలో అన్నీ మచ్చలే దమ్ముంటే చర్చకు రాఅని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, జీనుమణి బాబు, పైడిపాల సూరిబాబు, ముండ్రు ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, నల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం..

మొదటిపేజి తరువాయి

ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, రాజధాని పనులు పునః ప్రారంభం, అన్న క్యాంటీన్లను తెరిచి పేదవాడి ఆకలి నింపడం, రైతు పండించిన ధాన్యం కొని తక్షణమే నగదు చెల్లించామని చెప్పారు. ఇటువంటివి ప్రతిపక్ష వైసిపికి కనబడలేదన్నారు. ఆ పార్టీ అధినేత జగన్ ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి మద్యం నిషేధం హామీ ఇచ్చి 3500 కోట్లు అక్రమ సంపద చేశారన్నారు. అన్న క్యాంటీన్ మూయించి పేదలకు తిండిని దూరం చేశారన్నారు. 151 సీట్లు ఇచ్చిన దాన్ని వినియోగించుకోకుండా అక్రమాలు, అన్యాయాలు చేశారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారన్నారు. ఎన్నో నకిలీ, డొల్ల కంపెనీలు పెట్టి రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అతను ప్రతిపక్షపాత్రను సరిగ్గా పోషించలేక ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమం చేసి చూపెట్టి రాబోయే కాలంలో రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులకు జ్యోతుల నవీన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కోర్పు సాయి తేజ, పెంకే శ్రీనివాస్ బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో గోఉత్పత్తుల విక్రయాలు జరగాలి




**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రముఖ దేవాలయాల ప్రాంగణంలో గో ఆధారిత తయారవుతున్న ఉత్పత్తులను విక్రయించేలా చర్య తీసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను సమాజానికి అందించిన వారవుతామని ప్రకృతి వ్యవసాయ విధాన మార్గదర్శకులు విజయరామ్ అన్నారు. ఈ విధానాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు అగ్రోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మధు వల్లూరి దృష్టి సారించాల్సిందిగా ఆయన కోరారు. స్థానిక దంటు కళాక్షేత్రంలో జరిగిన ప్రకృతి వ్యవసాయము మరియు గో సంరక్షణ అంశాలపై విజయరామ్మాట్లాడుతూ కాకినాడ సమీపాన ఉన్న జీయర్ ఆశ్రమంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం గోసంరక్షణపై జీయర్ స్వామీజీ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధను విజయరామ్ ప్రస్తావిస్తూ సమయాభావం వల్ల గోఆధారిత ఉత్పత్తుల పరిశీలన చేయలేకపోవడం జరిగిందని ప్రతి దేవాలయములోనూ గోఉత్పత్తుల విక్రయాలు నిర్వహించేలాగా చొరవ తీసుకోవాలని దాని ద్వారా గోసంరక్షణ చేస్తున్న రైతులకు ఎంతో మేలు చేయడమే కాక ఆ ఉత్పత్తులను స్వీకరిస్తున్న ప్రజలకు పూర్తి ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందన్న విషయాన్ని జనబాహుల్యం లోకి తీసుకు వెళ్లాల్సిందిగా మధు వల్లూరిని కోరారు. గోసంరక్షణ చేస్తున్న రైతులందరూ మధు వల్లూరి నేతృత్వంలో తమ ఉత్పత్తులను ప్రముఖ దేవాలయాల ప్రాంగణంలో విక్రయించేలాగా చొరవ చూపాలని విజయరామ్ కోరారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా లభిస్తున్న ఉత్పత్తుల వినియోగంపై రైతులు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. పొలాల్లో ఎంత దిగుబడి వస్తుందన్న లెక్కలు వేయడం కాదని ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తయారు చేస్తున్నామా లేదా అన్నది ముఖ్యమని దీనిపై రైతులు శ్రద్ధ పెట్టాల్సిందిగా కోరారు. ప్రభుత్వాలు కూడా దేవాలయాలలో వినియోగించుకునే వస్తువులందు గో ఆధారిత ఉత్పత్తుల వినియోగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల గో సంరక్షకులకు మానసిక ధైర్యాన్ని కల్పించడం మరియు భక్తులకు ఆరోగ్యకరమైన ప్రసాదాన్ని అందించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని విజయరామ్ వ్యక్తం చేశారు. మనం వినియోగిస్తున్న పాలు ఎంతవరకు సురక్షితమైన విషయాన్ని ప్రజలు ఆలోచించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ సమయాల్లో గృహాలలో పాలు ఆధారిత వంటకాలు ఎక్కువగా చేయడం పరిపాటి అని పండుగని గోవు అధికంగా పాలు ఇవ్వదు కదా అని విజయరామ్ ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ సురక్షితమైన పాలును స్వీకరించడానికి శ్రద్ధ తీసుకోవడం ద్వారా తమ పిల్లలను అనారోగ్య భారీ నుండి రక్షించబడతారన్న అభిప్రాయపడ్డారు . గోవు నుండి లభిస్తున్న పంచ వస్తువులు ఎంతో శ్రేష్టమైనదని అనేక సందర్భాల్లో వాటి ప్రయోజనాలను మన పూర్వీకుల నుండి తెలుసుకోవడం జరిగిందని విజయరామ్ గుర్తు చేశారు. ఆవు పాలు, పెరుగు, నెయ్యి, గో మూత్రము, గోమయము లలో విశేషమైన పోషకాలు ఉన్నాయని అవి మనుషులతో పాటు భూమాతకు ఎంతో అవసరమని పలు ఉదాహరణలతో విజయరామ్ వివరించారు. అగ్రోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మధు వల్లూరి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయము మరియు గో సంరక్షణ చేస్తున్న రైతులందరి తో ఇష్ట గోష్టి సదస్సును నిర్వహించడం మరియు వారితో సంభాష చేయడం వంటి కార్యక్రమాన్ని గురూజీ విజయరామ్ ఆదేశాల మేరకు తప్పక నిర్వహిస్తానని ప్రకటించారు. రైతులందరితో కలిసి జీయర్ స్వామీజీ ఆశ్రమాన్ని సందర్శించి వారు చేపడుతున్న గో ఆధారిత ఉత్పత్తుల విశేషాలను పరిశీలిస్తామని మధు తెలిపారు. అంబటి శివప్రసాద్, ప్రకృతి రాగా సంస్థ అధినేత కెప్టెన్ మల్లికార్జునరావు కూడా పాల్గొన్నారు.

# ధూమపానం చేయడం వలన ఆరోగ్యానికి హానికరం




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు మంగళవారం వరల్డ్ నో టొబాకో డే పురస్కరించుకుని స్థానిక వైద్యాధికారి పి.సతీష్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు పొగాకు ఉత్పత్తులు అనగా సిగరెట్లు, బీడీ, గుట్కా చుట్ట ఏదైతే పొగాకు ఉత్పత్తులు అవి తీసుకోవడం వల్ల మరియు త్రాగడం వలన జరిగే అనర్థాలు క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులకు గురవడం జరుగుతుందని తెలిపారు. ధూమపానం చేయడం వలన క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, కావున ధూమపానం మానివేయాలని, వాటి ద్వారా వచ్చే బ్లడ్ క్యాన్సర్, బ్రెయిన్‌కు సంబంధించిన వ్యాధులు, లివర్ పాడైపోవడం, కిడ్నీలకు సంబంధించిన వ్యాధులు వస్తాయని, పేషెంట్లకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టొబాకో కంట్రోల్ ప్రోగ్రామ్ సోషల్ వర్కర్ పి.రాఘవులు, టిబి సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తరచూ దెబ్బతింటున్న పైపులైన్లు





– వృధా పాలవుతున్న త్రాగునీరు

– కట్టుదిట్టమైన చర్యలు తీసుకోని అధికారులు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : గ్రామాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి పథకాలు ప్రయోజనం లేకుండా ఉన్నాయి ఎక్కడికక్కడ పైపులైన్లు దెబ్బ తినడంతో త్రాగునీరు వృధా పాలవుతుంది. ఆరు కోట్లతో బొబ్బర్లంకలో నిర్మించిన మెగా రక్షిత నీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కొన్ని గ్రామాలకు అందకుండా పోతుంది. ఇటీవల ఎక్కడికక్కడ పైపులైన్లు దెబ్బతినడంతో ఈ పరిస్థితి నెలకొంది. మంగళవారం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల సమీపంలో వద్ద మురుగు కాలవలో ఉన్న ప్రధాన పైపులైను దెబ్బతిని వేలాది లీటర్ల నీరు వృధాగా పోతుంది. దీని ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరు ప్రజలు తాగడం వల్ల ఉదర సంబంధ వ్యాధులకు గురవుతున్నారు. దీనికి కారణం పైప్‌లైన్ల నిర్మాణ సమయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది. కొన్ని గ్రామాల్లో అయితే రక్షిత పథకాలకు సంబంధించి మెట్ల మార్గం దెబ్బతింది. వెలిచేరు తదితర ప్రాంతాల్లో పిల్లర్లు బీటలు వారి ప్రమాదాన్ని సూచిస్తున్నాయి.అంకంపాలెం, నార్కెడిమిల్లి తదితర ప్రాంతాల్లో రక్షిత పథకాల వద్ద లీకులు ఏర్పడి వృధాగా పోతుంది. కొద్ది మొత్తంలో అయ్యే పనుల పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పులిదిండి, నరసన్నపేట తదితర గ్రామాల్లో ఇటీవల నిర్మించిన మినీ రక్షిత నీటి పథకాలకు విద్యుత్ కలెక్షన్లు ఇవ్వకపోవడం వల్ల దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ల నిర్మాణంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాగే విద్యుత్ కలెక్షన్ లేని పథకాలకు కలెక్షన్ మంజూరు చేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# జీపు జాతకు ఘనస్వాగతం

## – అమర వీరుల విగ్రహాలకు పూలమాలలు



**చింతూరు, మేజర్ న్యూస్** : మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించాలని, షెడ్యూల్ ఏరియాలో 100% ఉద్యోగాలు ఆదివాసీలకే కల్పించాలని మే 31 నుండి జూన్ 4 వరకు సీతంపేట నుండి కేఆర్ పురం వరకు నిర్వహిస్తున్న జీపు జాత మంగళవారం చింతూరు డివిజన్లోని లక్కవరం చేరుకుంది. లక్కవరం గ్రామంలో గిరిజనులు జాతకు ఘన స్వాగతం పలికారు. చింతూరు ప్రధాన కూడలి వద్ద అమరవీరుల సెంటర్లో ఆదివాసి అమరవీరులైన గంటం దొర మల్లు దొర కొమరం భీమ్ అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలో సురేందర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామకం చేపట్టాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏజెన్సీ పోస్టులు మినహాయించాలని కోరారు. రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతంలో మే 31 సీతంపేట ఐటిడిఏ వద్ద ప్రారంభమైన జీపు జాత జూన్ 4న కే.ఆర్.పురం ఐటీడీఏ వద్దకు చేరుకుంటుందని, ఈ కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లోత రామారావు, కిలో సురేంద్ర, రాష్ట్ర నాయకులు అశోక్, బొప్పెన కిరణ్, జిల్లా నాయకులు పులి సంతోష్ సిరిమల్లె రెడ్డి, సీసం సురేష్, లక్ష్మణ్, రాజయ్య, కోసం వీరయ్య, సత్తిబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, మనోజ్, ధర్మల్ వీరభద్రం, నరకం చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇంటివద్దే రేషన్ పంపిణీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : 65 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని రంపచోడవరం తహసిల్దార్ పి రామకృష్ణ అన్నారు. మంగళవారం రంపచోడవరం లోని సిరిగందలపాడు గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమంలో తాసిహల్దార్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం మండలంలో ప్రతి గ్రామంలో 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటి వద్దకు వచ్చి రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని ఈ పంపిణీ కార్యక్రమంలో ఎవరికైనా ఇబ్బంది కలిగిన లేక సరుకులు పంపిణీ చేయకపోయినా తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎస్.కె.జిలాని, వీఆర్వో శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గణితంపై శిక్షణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. అలాగే గణితంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులతో యోగా సాధన కార్యక్రమం



**-బుధవారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10వ రోజు యోగంధ్రా కార్యక్రమం**
**-జిల్లా జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర నోడల్ అధికారి చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : శారీరక, మానసిక ఉల్లాసానికి యోగా దోహదం చేస్తుందని, యోగాంధ్ర కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొనడం అభినందనీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ జిల్లాలో 25 రోజుల పాటు వివిధ రంగాల వారీగా యోగా సాధన కార్యక్రమం చేపట్టడం కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు మత్స్యకారులతో 9వ రోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పెద్ద ఎత్తున మత్స్య కారులు భాగస్వామ్యం అవ్వడం అభినందనీయం అన్నారు.

జూన్ 20 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, 21 వ తేదీన అన్ని రంగాలను కలుపుకుని మెగా యోగా సాధన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. యోగ గురువు కే ఎన్ వి శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో ఎన్ అనంతలక్ష్మి యోగ సాధన చేయించారు. డి వి వి ఎస్ ఎస్ అవినాష్ రెడ్డి, సత్య కళ్యాణి వివిధ యోగాసనాలను వేసి చూపించారు.

అనంతరం బ్రహ్మకుమారిల సోదరి మౌనిక రాజయోగ ధ్యానం చేయించారు. నిడదవోలు, దేవరపల్లి, రంగంపేట, కోరుకొండ, కొవ్వూరు, రాజానగరం, బిక్కవోలు, కడియం తదితర మండలాల నుంచి సుమారు 800 మంది మత్స్యకారులు, ఆక్వా రైతులు, లైసెన్స్ కలిగిన గోదావరి మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, జిల్లా మత్స్యశాఖ అధికారి టి .నిర్మల కుమారి, జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్స్య కారులు, వారి ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు దిల్షాద్, జిల్లా ఆయుష్ అధికారి కె. మోహన్, జిల్లా యోగాంధ్ర కన్వీనర్ పి. కాజియా, ఎఫ్ డి ఓ లు, మత్స్య శాఖ ఇన్స్పెక్టర్లు, సూపరింటెండెంట్, గ్రామ మత్స్య శాఖ సహాయకులు (వి ఎఫ్ ఏ) తదితరులు పాల్గొన్నారు.

# 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంగా అభివృద్ధికి కృషి- ఎమ్మెల్యే రాజప్ప




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్** : పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన స్వర్ణాంధ్ర 2047కు సంబంధించి పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే చినరాజప్ప అధికారులకు సూచించారు. అలాగే రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, వ్యవసాయం,వాటిరంగాలపైదృష్టిసారించి, రాష్ట్రముఖ్యమంత్రి ఆలోచనల ప్రకారం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, సామర్లకోట తహశీల్దార్ చంద్రశేఖర రెడ్డి, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధన, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, గృహ నిర్మాణ, వైద్యఆరోగ్య, విద్యా, ఎపిఐఐసి మొదలగు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# కౌమార దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**-ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి**
**-బాలల హక్కుల పరిరక్షణ కౌన్సిలర్ బి.దుర్గారాణి**



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : బాలికలు కౌమారదశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని ఐసిడిఎస్ పిఠాపురం సిడిపిఓ దుర్గాదేవి, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి అన్నారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని కుమారి కె. విజయకుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిచెహ్ ఎస్ కే దుర్గాదేవి ఆధ్వర్యంలో కిషోరీ వికాసము వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమం 10వ సెషన్ 10 పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీ నందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం... కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారిత అంశాలమీద కిషోరి బాలికలకు సిడిపిఓ దుర్గాదేవి అవగాహన కల్పించారు. నాయకత్వం అనేది ఒక పదవి కాదు – అది ఒక చర్య అని, ధైర్యంగా మరియు నమ్మకంగా ఉండడానికి మీకు అనుమతి అవసరం లేదని, మీ స్వరం ముఖ్యం – దాన్ని మంచి కోసం ఉపయోగించాలని సూచించారు. ధైర్యం అంటే భయం లేకపోవడం–భయం ఉన్నపటికీ ముందుకు సాగడమని, తోటి వారి మద్దతు యొక్క ప్రాముఖ్యత మార్గదర్శకత్వం, ఇతర బాలికలతో కలిసి ఎదగడానికి సహాయం చేయడం లాంటి అంశాలను వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి మాట్లాడుతూ... ఈ కిషోరీవికాసం కార్యక్రమం బాలికల జీవన విధానంలో ప్రభావితం చూపుతుందని ప్రతి షెడ్యూల్ లో వారి జీవన మనుగడకు ఉపయోగ పడే అంశాలు ఉన్నాయన్నారు. బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు వయసు పూర్తకుండ అమ్మాయికి 21 సంవత్సరాలు పూర్తవుకున్న అబ్బాయికి వివాహం చేసినట్లయితే బాల్య వివాహంగా పరిగణించి వారిపై బాల్య వివాహ నిషేధిత చట్టం 2006 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మంచి, చెడు స్పర్శలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే లేదా బాల్య వివాహం జరుగుతుందని ఎవరికైనా సమాచారం తెలిసినా 1098 కి లేదా 112 కి కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని అలాగే సైబర్ నేరాలపై 1930 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దాశం మణి, జీఎమ్ ఎస్ కే సంధ్యా రాణి, అంగన్వాడీ కార్యకర్తలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఇటీవల విడుదలైన సీబీయస్ఈ 10వ తరగతి పరీక్షల్లో కాకినాడ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో విజయ కేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో కేంద్రీయ విద్యాలయం చైర్మన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.శేఖర్ విద్యార్థులు సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతతో మంచి మార్కులు సాధించిన దేవ్ హాసన్, స్నేహ శరణ్య, కే.భాను సూర్యశ్రీ, జి.హాసిని లను, తల్లిదండ్రులనను, ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తి భవిష్యత్తులోను కొనసాగిస్తూ పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త డాక్టర్ విలియం హార్వే



**కాకినాడ, మేజర్ న్యూస్** : గుండె పని చేసే తీరు, శరీరంలో రక్త ప్రసరణ జరిగే పద్ధతిని చాలా శతాబ్దాల క్రితం వివరించిన ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త డాక్టర్ విలియం హార్వే అని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో విలియం హార్వే వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్రబద్ధంగా అందజేసిన ఘనత విలియం హార్వే కు దక్కుతుందని అన్నారు. శరీరంలో రక్తం యొక్క పూర్తి ప్రసరణ ను గుర్తించిన మొదటి వైద్యుడు విలియం హార్వే అని అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలెం గ్రామంలో కల్వర్టులు పునర్నిర్మాణం చేయాలి

**– డివైఎఫ్ఐ వినతి**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో కల్వర్టులు పునఃనిర్మాణం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసి గ్రామ పరిపాలన అధికారి శివప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంద్రపాలెం గ్రామం డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శిలు ఎ. రవితేజ, సిహెచ్. సాహిత్ మాట్లాడుతూ గ్రామంలో కల్వర్టులు, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లతో గ్రామ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, కల్వర్టులు బాగా ఎత్తుగా నిర్మించడంతో వాహనాలు కల్వర్టులు పైన ఎటు కదలకుండా ఆగిపోతున్నాయని, గ్రామ ప్రజలు ప్రమాదాల పాలవుతున్నారని, అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని కావున తక్షణమే గ్రామంలో ఉన్న అన్ని కల్వర్టులు పునఃనిర్మాణం చేయాలని ప్రయాణానికి అనుకూలంగా మార్చాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు దివాకర్, సహాయ కార్యదర్శి వాసుదేవ్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# దుకాణాలు, పక్కా భవనాలు కూల్చివేత కొనసాగేనా!?





**– ఆక్రమణల తొలగింపుతో మూతపడ్డ దుకాణాలు**
**– నేలమట్టమైన భవనాలు ముందు బాధితులు ఆవేదన**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడవరంలో మెయిన్ రోడ్, కాంప్లెక్స్ రోడ్ లో ఆక్రమణలు తొలగింపుతో శిధిల భవనాలు ముందు బాధితులు లబోదిబోమం టున్నారు. గత శనివారం నుండి రోడ్లు పక్కన ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆక్రమణ ల తొలగింపు సందర్భంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. సోమవారం ఆక్రమణలు తొలగింపుకు కొంత సడలింపు ఇచ్చి, విద్యుత్ సరఫరా యదావిధిగా ఇచ్చారు. మంగళవారం నుండి మరలా ఆక్రమణలు తొలగిస్తామని అధికారులు ప్రకటించినా ఆక్రమణలు తొలగింపు నిలిచిపోయిందని మరోవైపు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది జేసీబీ మిషన్లతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలను కూల్చివేత పనులు రెండు రోజులు గట్టిగా చేపట్టడంతో రంపచోడవరం లో మెయిన్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో ఇరువైపులా చాలా వరకు భవనాలు ధ్వంసం చేశారు. మారేడుమిల్లి మండల కేంద్రంలోని గత శుక్రవారం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగింపు చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతర్లు పక్కా నిర్మాణాలు కొనసాగించడంపై చాలా కాలంగా ప్రభుత్వాధికారులకు గిరిజన సంఘాల నాయకులు ఫిర్యాదులు చేయడం జరుగుతుంది. అలాగే ప్రధాన రహదారులను ఆనుకుని అక్రమ నిర్మాణాలు కొనసాగించడపైన వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా యంత్రాంగం స్పందించింది. ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ఆదేశాలు మేరకు రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తుతో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం వేగంగా ప్రారంభమైంది.

మరికొన్ని రోజులపాటు ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని రంపచోడవరం తహశీల్దార్ పి.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రధాన రహదారి మధ్య నుండి రోడ్డుకి ఇరువైపులా 15 మీటర్లు (సుమారు 50 అడుగులు) దూరం వరకూ ఆక్రమణలు తొలగిస్తున్నారు. పూర్వకాలం నుండి ప్రధాన రహదారులకు ఇరువైపులా వ్యాపారాలు చేసుకుంటున్న చిన్న చిన్న దుకాణదారులు ఆక్రమణలు తొలగింపుతో జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. గిరిజన వ్యాపారులకు మాత్రం ఎక్కడైనా స్థలం చూపిస్తామని అధికారులు ప్రకటించినా, గిరిజనేతర వ్యాపారుల పరిస్థితి మాత్రం అయోమయంగా మారింది. లక్షలాది రూపాయలు వెచ్చించి వ్యాపారం కోసం అభివృద్ధి చేసుకున్న భవనాలు, షెడ్లు కుప్పకూలుతుంటే వ్యాపారులు భయాందోళనలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు. అయితే ఆక్రమణలు తొలగింపు వ్యవహారంలో అన్నిచోట్ల నిబంధనలు ఒకరకంగా లేవని కొంతమంది ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు రోడ్డు సైడ్ ఉన్నా వాటిని తొలగించడానికి అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపణలు ఉన్నాయి.

# ఐటిడిపి అధ్యక్షులుకు ఎమ్మెల్యేచే సైకిల్ గుర్తు అందజేత



**పెద్దాపురం రూరల్ మేజర్‌న్యూస్** : పెద్దాపురం నియోజకవర్గంలోని ఐటిడిపి అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు చంద్రమాంపల్లి గ్రామ టిడిపి నాయకులు రేలంగి వెంకట్రావుకు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా సైకిల్ దినోత్సవం పురస్కరించుకుని, సైకిల్ గుర్తును ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, సామర్లకోట టిడిపి అధ్యక్షులు అడబాల కుమార స్వామి, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, జల్దాని బాబీ, ఎండి.ఆరిఫ్ ఆలీ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పిడిఎస్ బియ్యం పట్టివేత

**–తాసిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగిలో అక్రమంగా నిల్వ ఉంచిన 173 కేజీల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు తాసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు స్థానిక నూకాలమ్మ గుడి వీధిలో ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని తమ సిబ్బంది దాడి చేసి పట్టుకోగా సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులో ఆర్ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో భూలక్ష్మి ఉన్నారు. మండలంలో ఎవరైనా పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచడం గాని రవాణా చేయడం గాని చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ సత్యనారాయణ హెచ్చరించారు.

# ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కలెక్టర్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : జిల్లా వ్యాప్తంగా 19 మండలాల పరిధిలో 65,863 మంది 65 ఏళ్లు నిండిన, దివ్యాంగులకు , బెడ్ రిడెన్ రేషన్ కార్డు దారులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. మంగళవారం లాలా చెరువు, దివాన్ చెరువు గ్రామాల్లో ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, దివాన్ చెరువు, లాలా చెరువు వద్ద పలువురు 65 ఏళ్లు నిండిన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన ఆదేశాలు మేరకు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ చెయ్యడం ద్వారా రేషన్ డీలర్లు ఆధ్వర్యంలో ఇంటి వద్దకు వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి 5 వ తేదీ వరకు ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా అందచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 871 చౌక ధరల దుకాణాల డీలర్లు ఆధ్వర్యంలో 5,64,994 మంది రేషన్ కార్డు దారులు ఉండగా వారిలో పై పేర్కొన్న కేటగిరీలో 65,863 మంది ఉన్నారని తెలిపారు. గత మూడు రోజులుగా 17286 బియ్యం, 16483 షుగర్, 1512 కందిపప్పు అందచెయ్యాడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట డీలర్, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా బూరుగుపల్లి శేషారావు ప్రమాణ స్వీకారానికి తరలిరండి

**పెరవలి మండల టిడిపి శ్రేణులకు మండల టిడిపి అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ పిలుపు**




**పెరవలి, మేజర్ న్యూస్** : జూన్ 5వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు పదవి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ఈ కార్యక్రమానికి పెరవలి మండలానికి చెందిన తెదేపా శ్రేణులు అంతా కదిలి రావాలని పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ గ్రామాల్లోని పార్టీ శ్రేణులను ఆహ్వానించడంలో భాగంగా జూన్ 4వ తేదీ మంగళవారం పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ, మండల సెక్రటరీ పెద్దిరాజు, జిల్లా సెక్రటరీ బొడ్డు రామాంజనేయులు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లి నాయకులను కార్యకర్తలను కలిశారు. తెదేపా కార్యకర్తలు నాయకులు అందరికీ గర్వకారణమైన ఈ కార్యక్రమానికి పెరవలి మండలంలోని అన్ని గ్రామాల నుండి నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు అవ్వాలని వారు కోరారు.

# సొంత కుటుంబానికి వెన్నెపోటు పొడిచిన ఘనత మాజీ సిఎం జగన్‌కే దక్కింది



**– ఎమ్మెల్యే రాజప్ప ఆరోపణ**

**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : ప్రజలకు వెన్నెపోటు పొడవడం వై.యస్.జగన్ కుటుంబానికే, వాళ్ళ తాతల కాలం నుంచి అలవాటు అని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన జగన్ వెన్నెపోటు అంటూ ప్రజల ముందుకు రావడం హాస్యాస్పదమని, టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజప్ప మాట్లాడుతూ ప్రజలకు వెన్నెపోటు పొడిచిన నేత జగన్‌రెడ్డి అని విమర్శించారు. జగన్ తన సొంత కుటుంబాన్నే వెన్నెపోటు పొడిచారని, ఎద్దేవా చేశారు. లిక్కర్, తదితర కేసులలో వైసిపి నేతలు వరుసగా జైలుకు వెళ్ళడంతో జగన్‌కు వెన్నులో వణుకు పుడుతుందని ఆయన పేర్కొన్నారు. జగన్ ఓటమి తరువాత తన అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిఎస్సీ ప్రకటించారని, దీపం పథకం అమలు చేశారని, రోడ్లకు మహదశ తీసుకువచ్చారని, రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, సామర్లకోట టిడిపి అధ్యక్షులు అడబాల కుమార స్వామి, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ, మొయిళ్ళ కృష్ణమూర్తి, నూనె రామారావు, జల్దాని బాబీ, ఎండి.ఆరిఫ్ ఆలీ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్‌సి నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలంటూ రాజవొమ్మంగి చేరుకున్న జీపుజాత



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలంటూ ఆదివాసి సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాత సోమవారం రాత్రి రాజవొమ్మంగి చేరుకుంది..షెడ్యూల్ ఏరియాలో 100% ఉద్యోగాలు ఆదివాసీలకు కల్పించాలని డిమాండ్ చేస్తూ,ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధనకు ఆదివాసి గిరిజన సంఘం,ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో మే నెల 31 నుండి ఈ నెల 4 వరకు, 31న సీతంపేటలో ప్రారంభమైన జీపుజాత 4వ తేదీన వీఆర్ పురం లో ముగుస్తుంది.ఈనెల 31న సీతంపేటలో ప్రారంభమైన జీపుజాత సోమవారం రాత్రి రాజవొమ్మంగి మండలంలోని డి మల్లవరం గ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోతా రామారావు,కిల్లో సురేంద్రలు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తేనే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే కల్పించాలంటూ ఆదివాసీలు చేపట్టిన బంద్ విజయవంతం అయిందని గుర్తు చేశారు. 100% ఉద్యోగ అవకాశాల కోసం గిరిజన సంఘం ఆందోళనలు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆరు శాతం రూలర్ రిజర్వేషన్ అమలు వలన ఏజెన్సీ ప్రాంత టీచర్ 766 పోస్టులకు ఆదివాసీలకు దక్కేది కేవలం 42 మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై గిరిజన సంక్షేమ మంత్రి జి.సంధ్యారాణి ఆదివాసీలకు 2వేలు పోస్టులు వస్తాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీన్ని గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 100% ఉన్న ఆదివాసీలకు 6శాతం ఉద్యోగాలు,4 శాతం ఉన్న గిరిజనేతరులకు 94శాతం ఉద్యోగాలు దక్కడాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఏ ఆదివాసి ప్రాంతాల్లో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టర్ మెగా డీఎస్సీ నుండి మినహాయించిన డిమాండ్ చేస్తూ సాగుతున్న ఈ జీపుజాతను గిరిజనులు, నిరుద్యోగ గిరిజన యువతి యువకులు, డీఎస్సీ అభ్యర్థులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంజం జగన్నాథం,కొండ్ల సూరిబాబు,గిరిజన సంఘం,ఆదివాసీ సంఘాల నాయకులు కె ప్రవీణ్,కె గంగరాజు,కె దొరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వ చొరవపై కోనసీమ జేఏసీ హర్షం



**అమలాపురం, మేజర్ న్యూస్** : కోటిపల్లి – నర్సాపురం రైల్వేట్రాక్ నిర్మాణపు పనులను వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా, ఈ ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలు అర్జా శ్రీకాంత్ కు రాష్ట్రప్రభుత్వం అప్పగించడం పట్ల జేఏసీ కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. ప్రస్తుతం న్యూఢిల్లీ లో ఏపీ భవన్ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీకాంత్ గతంలో స్పెషల్ సెక్రటరీ టూ ఏపీ గవర్నమెంట్ ట్రాన్స్పోర్ట్, రోడ్, రైల్ & బిల్డింగ్స్ గా చేసినపుడు పలు రైల్వే ప్రాజెక్టుల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తిచేయించడంలో అపార అనుభవం గడించారని కన్వీనర్ బండారు రామమోహన్‌రావు పేర్కున్నారు. భూసేకరణ, సంబంధిత కోర్టు వ్యవహారాలు చక్కదిద్దడంలో ఈయన దిట్టని జెఏసి సభ్యులు అభిప్రాయపడ్డారు. ఇక నుంచి రైల్వేట్రాక్ నిర్మాణపు పనులు వేగవంతంగా జరుగుతాయనే ఆశాభావాన్ని జేఏసి కార్యవర్గం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ బండారు రామమోహన్ రావు ఫోన్‌లో శ్రీకాంత్‌తో మాట్లాడగా, అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరింపబడతాయని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

## డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన వనమాడి కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యగా కాకినాడ నగరం నందు ప్రతీ డివిజన్ నందు మేజర్ డ్రైన్‌లో పూడికతీతపనులను నిర్వహించడం జరుగు తుందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ నగరం, సినిమా రోడ్ నందు చేపడుతున్న డ్రైనేజీ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక నాయకులు పొంగా బుజ్జి, బంగారు సత్యనారాయణ, కరాటిశ్రీన ు,కోడూరు కుమార స్వామి, అమలకంటి బలరాం, రెడ్నం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి బాధితులు అధైర్యపడవద్దు

–బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

–ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : రంపచోడవరం డివిజన్లో ఆర్ అండ్ బి బాధితులు అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ అన్నారురంపచోడవరం డివిజన్లో ఆర్ అండ్ బిజాతీయ రహదారి విస్తరణ పనుల్లో వీధుల పాలైన బాధితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయటానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శుభాష్ ను మంగళవారం ఎమ్మెల్యే శిరీషా దేవి తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ మంగళగిరి పార్టీ కార్యాలయంలో రంపచోడవరం డివిజన్ లో జాతీయ రహదారి విస్తరపనుల్లో నష్టపోయిన బాధితుల నిమిత్తం మంత్రి ని కలిశారు.నష్ట పోయిన రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల వారికి 3 సెంట్లు స్థలం చొప్పున ప్రత్యామ్నాయంగా ఇవ్వాలని కోరారు.అలానే గంగవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల్లో 516ఇ జాతీయ రహదారి పనుల్లో ఇప్పటికే నష్టపోయిన వారి షాపులకు మార్కింగ్ వేసి మరోసారి కూల్చడం అనేది నిలుపుదల చేయాలని శిరీష భాస్కర్ కోరారు. ఈ మేరకుఅల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తో ఫోన్ లో సంప్రదించి ఆక్రమణలు కూల్చివేత నిలిపివేయాలని కోరడం జరిగిందన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు శిరీష భాస్కర్ తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే రాజప్ప చేతుల మీదుగా అందజేత



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాజా సూరిబాబురాజుల చేతుల మీదుగా ఇటీవల రామారావుపేటకు చెందిన రొంగల ఆనంద్ కుటుంబ సభ్యులకు వెన్నెముక శస్త్ర చికిత్స నిమిత్తం రూ.67,038/–లు,రోడ్డుప్రమాదంలో గాయపడిన పెద్దాపురంకు చెందిన బొగ్గు వీరబాబు కుటుంబానికి రూ.81,965/–లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, సామర్లకోట టిడిపి అధ్యక్షులు అడబాల కుమార స్వామి, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ, జల్దాని బాబీ, ఎండి.ఆరిఫ్ ఆలీ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 11న సస్య వృద్ధి బీజారోపణోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్** : విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో ఈనెల 11న పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో సస్య వృద్ధి బీజారోపణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వాహకులు ఏవివి సత్యనారాయణ, పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా ఆరోజు ఉదయం 9 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ అలీషా స్వీయ పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. పీఠాధిపతులు చేతులు మీదుగా మంత్రించిన వరి విత్తనాలు "సద్గురు దివ్యబీజాలు" రైతులకు అందజేయబడుతుందని వారు తెలిపారు. ఒక లీటర్ గోకృ పామృతం కల్చర్ ద్రావణం కూడా అందజేస్తామన్నారు. సేంద్రియ వ్యవసాయంలో చక్కని ప్రతిభ కనబరిచిన ఐదుగురు రైతులకు పీఠాధిపతులు చేతుల మీదుగా మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. సేంద్రీయ, ఆధ్యాత్మిక వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధిస్తూ ఈ వ్యవసాయం గురించి ప్రచారం చేస్తున్న ఒక రైతును ఎంపిక చేసి మొహిద్దీన్ బాద్షా పేర రైతు మిత్ర అవార్డు 2025 బహుకరించడం జరుగుతుందన్నారు .ఇద్దరు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు ముగ్గురు సేంద్రియ వ్యవసాయ నిపుణుల ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. రైతులు తమ ఉత్పత్తుల విక్రయించే ప్రదర్శించే స్టాల్స్ కూడా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నామని తమ ఉత్పత్తులు విక్రయించే స్టాల్స్ పెట్టుకునేవారు ముందుగా వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వారు కోరారు. 74161 73699లో వారి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సస్యవృద్ధిబీజారోపణ ఉత్సవంలో పాల్గొనే రైతులు ఈనెల ఎనిమిదో తారీకు లోగా వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

## 21న బోటు క్లబ్ పార్కులో యోగాంధ్ర




**కాకినాడ,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ 11వ యోగాంధ్ర దినోత్సవం పురస్కరించుకుని బోటు క్లబ్ ఉద్యానవనంలో ఈ నెల 21 ఉదయం 6 గంటలకు ప్రత్యేక యోగ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మన ప్రాచీన భారతీయ సంప్రదాయం ఇచ్చిన అమూల్య సంపద యోగా అని అన్నారు. యోగాసనాలతో ఆరోగ్యకర జీవనంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చు అనిఅన్నారు.యోగ ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, సూర్యనారాయణ, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి



- సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు "చంద్రబాబు"
- కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా
- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"

**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్:**వెన్నుపోటు,గొడ్డలివేటుకు పేటెంట్ దారుడైన జగన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని, ప్రజలంతా సైకో పాలనకు చరమగీతం పాడి సైకో జగన్ అనే వైరస్‌ను ఓటు శానిటైజర్‌తో ప్రక్షాళన చేసిన రోజు జూన్ అని, ప్రజలిచ్చిన తీర్పునువెన్నుపోటుఅంటారా..ప్రజలనే అవమానిస్తారా..అంటూ కోఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు ధ్వజమెత్తారు. వలసపాకలలోని తమ నివాసం వద్ద కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు వైసీపీ నేతలు చేపట్టిన వెన్నుపోటు ధర్నాను ఉద్దేశించి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ రెడ్డి తన ఉనికిని చాటుకునేందుకుఅబద్ధపు ధర్నాలుచేపడుతున్నాడని విమర్శించారు.అధికారంలోకి వచ్చినతొలిఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం తప్ప మరొకటి లేదని సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని..గత ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిన జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలుచేయలేదని ఐదేళ్లల్లో 85శాతం హామీలకు జగన్ సర్కార్ ఎగనామంపెట్టిందన్నారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్‌ని హత్య చేసి ఆమైన్‌ను రాజారెడ్డి కబ్జాచేశాడని..బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారన్నారు. కాంగ్రెస్‌ని అడ్డం పెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి, శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఫౌండర్ శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ..ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడన్నారు. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదలఆరోగ్యానితో ఆటలాడింది, మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచింది, అన్నక్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచింది, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచింది వాస్తవం కాదా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.4వేలు పింఛన్ పెంచిఅమలు చేశామని,16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని,దీపం-2 కింద 3సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేశామని..203 అన్న క్యాంటీన్లు తెరిచి పేదల ఆకలి తీరుస్తున్నామని.21దేవాలయాల్లో నిత్యఅన్నదానం ప్రారంభిస్తున్నామన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశామని మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేశామని, చెత్త పన్ను రద్దు, ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశామని, కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయితీలకు కేటాయించి రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు.94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించి 2025-26 బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించామని, నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచామని, చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసి పవర్ లుమ్స్ 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామని,స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అని వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని.. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన జగన్ కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే జగన్ ముఠా ధర్నాల డ్రామా ఆడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కాళ్ళ శ్రీనివాస్, పంపన బుజ్జి, దాసరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని కాపు కాస్తున్న
# కాపులే లక్ష్యంగా కుట్రలు చేస్తే సహించేది లేదు



**- వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమికి వెన్నుదన్నుగా నిలిచి అంతా తామై ఓట్లు వేసి గెలిపించిన కాపులపై కక్షపూరిత చర్యలకు పాల్పడితే సహించేది లేదని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి అన్నారు. ఉద్యమ సమయంలో నమోదైన కేసులను కోర్టులే కొట్టేసినా ఆకేసులను తిరగతోడే ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వం కుట్రపూరిత చర్యలను సహించేది లేదని, కాపులంతా ఏకమై తిరుగుబాటు చేస్తే మీ ప్రభుత్వం ఏమవుతుందో ఆలోచించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆమె సూచించారు. కాపులు మరోసారి చంద్రబాబు చేతిలో మోసపోయే స్థితిలో లేరని ఆమె హెచ్చరించారు. కాపు ఉద్యమ సమయంలో జరిగిన సంఘటనలు ఎటువంటి సాక్షాధారాలు లేవని కోర్టులే నిర్ధారించి కేసులు కొట్టివేస్తే ఆ కేసులను పునర్విచారణ జరిపించాలంటూ హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం మరోసారి చంద్రబాబు ప్రభుత్వం కాపులపై చూపిస్తున్న సవతి తల్లి ప్రేమకు నిదర్శనం అని ఆమె విమర్శించారు. ఇకనైనా చంద్రబాబు కాపులపై తన కపట ప్రేమను విడనాడి కాపులపై కేసులు పెట్టేముందు ఉత్తర్వులు జారీ చేసేముందు జాగ్రత్తగా ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని, లేకపోతే 2019లో పట్టిన గతే పడుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న కాపుల ఓట్లే కీలకము అనే విషయాన్ని చంద్రబాబు విస్మరించకుండా ఉంటే మంచిదని ఆమె హితవు పలికారు. హోం శాఖ నుండి వచ్చిన ఉత్తర్వులు ప్రభుత్వానికి తెలియకుండా వస్తాయా అని ఆమె ప్రశ్నించారు. ఉత్తర్వులు ఇచ్చి దానిని మరల రద్దు చేసుకున్నాం అని చెప్పడంలో ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏమిటని ఆమె ప్రశ్నించారు. కేసులపై పునర్విచారణకు ఉత్తర్వులు ప్రభుత్వం ఇచ్చి మళ్లీ కాపు ఉద్యమానికి భయపడి జీవోని ఉపసంహరించుకుంటున్నాము అని చెప్పడంలో చంద్రబాబు ప్రభుత్వం యొక్క ఆంతర్యం ఏమిటో కాపులకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాపులను రెచ్చగొట్టే చర్యలను ప్రభుత్వం మానుకోవాలని ఆమె హెచ్చరించారు.

## త్రిముఖ వ్యూహంతో ట్రాఫిక్ సమస్యకు చెక్

- మూడు రోడ్డులను పరిశీలించిన ఎమ్మెల్యే



అమలాపురం, మేజర్ న్యూస్ : పట్టణం నుంచి బైపాస్ కు కలిసే మూడు రహదారులను అభివృద్ధికి ఎమ్మెల్యే ఆనందరావు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రెండు రహదారుల నిర్మాణం దాదాపు పూర్తి అయ్యింది. మొదటిది కుమ్మరి కాలువ ఎడమ గట్టు సీతాపతిరావు పేట నుంచి ఆనంద మార్గ్ ద్వారా 600 మీటర్ల దూరంలో బైపాస్ రోడ్డుకు చేరుకుంటారు. అదే విధంగా కుమ్మరి కాలువ కుడి గట్టు విశ్వరూప్ మార్గ్ నుంచి స్మశానం మీదుగా కబేలా గుండా సావరం సెంటర్ కు 1.5 కిలో మీటర్లలో బై పాస్ చేరుకుంటుంది. ఈ రోడ్డు కుడా దాదాపు 80 శాతం పూర్తి అయ్యింది. ఎమ్మెల్యే అనందరావు మంగళవారం ఈ రోడ్లు ను పరిశీలించి కబేల నుంచి సావరం వరకు కొత్తగా వేస్తున్న 20 అడుగుల రోడ్డును 30 అడుగులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారిచేసారు. విశ్వరూప్ మార్గ్ నుంచి స్మశానం మీదుగా వున్న కుడి గట్టును కుడా అభివృద్ధి చేయాలని అధికారులకు చెప్పారు. ఈ రోడ్డు డైరెక్ట్‌గా బై పాస్‌కు కేవలం 500 మీటర్లలో చేరుకుంటారు. ఈ మూడు రోడ్లు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యకు వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు.

ఆయన వెంట అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అధికారి బాబ్జి, దున్నాల దుర్గా, సుధా చిన్న, సుమన్ వర్మ, కాంట్రక్టర్ లాల్, అంబికా రాంబాబు, రవణం నరసింహరావు, ఏడిద దొరబాబు, ఆకుల నాగేశ్వరరావు, గొర్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం ఐ.పోలవరం మండలం, కేశనకుర్రు గ్రామానికి చెందిన పిన్నమరాజు సత్యనారాయణరాజు, వారి కుటుంబ సభ్యులు రూ.51,111లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరిడెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

## నీటి నిలవలు లేకుండా చూసుకోవాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మనం ఉండే ప్రదేశాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకుంటే మలేరియా వంటి దోమలు దరిచేరవని జిల్లా మలేరియా అధికారి నక్క వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం ఆత్రేయపురంలో నిర్వహించిన మలేరియా మాసోత్సవాలలో భాగంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఒకరు ఇంటిలో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, డ్రైడే ఫ్రైడే ద్వారా దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదని తెలియపరిచారు. సాధ్యమైనంతవరకు దోమ తెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. పి.సౌమ్య, డా. హైమశ్రీ, సిహెచ్ఓ అరుణ కుమారి, సూపర్ వైజర్స్ సూర్యనారాయణ, విజయభాను, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# అంతర్వేది సాగర తీరంలో యోగా పరవశం

–సముద్ర తరంగాల సాక్షిగా, సూర్యోదయ కిరణాల మధ్య శరీరం, మనస్సు, శ్వాసల సమన్వయంతో ఒక్కటైన పవిత్ర క్షణాలు





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ప్రకృతితో పరమాత్మను అనుసంధానించే యోగా సాధనకు అంతర్వేది తీరం నీలి కాంతులతో పరవశమైంది. అంతర్వేది బీచ్‌లో "యోగాంధ్ర 2025" పేరిట 3,000 మందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "యోగాంధ్ర 2025" కార్యక్రమం కింద, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. సముద్ర తరంగాల సాక్షిగా, సూర్యోదయ కిరణాల మధ్య శరీరం, మనస్సు, శ్వాసలూ ఏకమయ్యిన పవిత్ర క్షణాల్లో 3,000 మంది పాల్గొని సమూహ యోగాసనాలు నిర్వహించారు. ప్రకృతితో పరమాత్మను అనుసంధానించే యోగ సాధనతో అంతర్వేది తీరం నీలి కాంతులతో నిండిపోయింది.సూర్య భగవానుడు నుంచి ప్రసరిస్తున్న సూర్యకిరణాల ఆకృతిలో నిలుచుని యోగాసనాలు నిర్వహించిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, డీఆర్ఓ బి.రాజకుమారి, అమలాపురం ఆర్డీవో కె. మాధవి, డీఈఓ షేక్ సలీం భాష, పీడీ డ్వామా మధుసూదన్, జి.ఎస్.డబ్ల్యూఎస్. నోడల్ ఆఫీసర్ రాజేశ్వరరావు, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.కె నవాబ్‌జాన్ జిల్లా అధికారులు, మాజీ సైనికులు,యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సముద్రపు చల్లని గాలులతో కూడిన తీరప్రాంతంలో, ఉదయపు కిరణాల మధ్య నిర్వహించిన యోగాసనాలు పాల్గొన్నవారిలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సుమారు గంటన్నర పాటు సాగింది. ప్రఖ్యాత యోగా గురువు డాక్టర్ పి. రామచంద్ర ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం, ఇతర యోగా ఆసనాలను పాల్గొన్నవారు అభ్యసించారు. పిల్లలు, మహిళలు, వృద్ధులకు అనుకూలమైన యోగా ఆసనాలు ప్రత్యేకంగా నిర్వహించారు. అన్ని వయస్సులవారు ఉత్సాహంగా పాల్గొన్నారు. వృక్షాసనంలో సుమారు 200 మంది సమన్వయంగా నిలబడి చేసిన విన్యాసం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

**యోగా లాభాలు – ప్రతి ఒక్కరికీ అవసరమైన జీవనశైలి**

ఈ సందర్భంగా యోగా గురువు పి. రామచంద్ర మాట్లాడుతూ, "యోగ ద్వారా శరీరానికి ధృఢత్వం, మానసిక స్థిరత, అంతర్గత శాంతి లభిస్తాయి. నవయువతలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమవ్వాలి," అని సూచించారు.

**–జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి వ్యాఖ్యలు**

"యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా, ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లోయోగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.ఈ నేపథ్యంలో ఈరోజు 3,000 మందితో అంతర్వేది సముద్రతీరంలో యోగా కార్యక్రమం నిర్వహించాం. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు యోగా ప్రాముఖ్యతను ప్రజల్లో పెంచేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. మే 26 నుంచి జూన్ 2 వరకు గ్రామస్థాయిలో యోగా పోటీలు నిర్వహించాం.అలాగే, యోగా ప్రాముఖ్యతను చాటేలా రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందించాం. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో యోగా పట్ల ఆసక్తి పెరిగింది. ప్రతి రోజు కేవలం పది నిమిషాలైనా యోగా చేయడం వల్ల జీవితంలో గొప్ప మార్పులు వస్తాయి.

జిల్లా యంత్రాంగం ఆహ్వానంతో యోగా కార్యక్రమానికి హాజరైన ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ పూజా వేగేశ్నకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈశిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాను," అని అన్నారు.

**–రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ**

"ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర పేరిట రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహిస్తున్నాయి. ఇళ్లలో, కార్యాలయాల్లో శారీరక శ్రమ లేకుండా జీవనం సాగిస్తున్నవారు మధుమేహానికి గురవుతున్నారు. ఆరోగ్యం పట్ల అవగాహనతో ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించవచ్చు. వ్యాయామం చేయకపోతే అనేక వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉంటాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాజోలు నియోజకవర్గంలో యోగా కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారు.

**చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి అంతర్వేది బీచ్‌లో యోగా చేయడం సంతోషకరమైన విషయం.**

జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచేందుకు 'యోగాంధ్ర' పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవనశైలిలో భాగంగా చేసుకోవాలి," అని ఆకాంక్షించారు.

## వెన్నుపోటు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం జగన్మోహన్ రెడ్డి




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** వెన్నుపోటు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పేర్కొన్నారు.మంగళవారం తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో–కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా ప్రకటించడం జరుగుతుంది, నిజానికి వెన్నుపోటు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. వాస్తవానికి జూన్ 4వ తేదీ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సువర్ణ అధ్యాయం ప్రారంభమైన రోజు అని, దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడిన రోజు అని అన్నారు. గత వైసిపి పాలనలో చేసిన అరాచకాలకు చరమగీతం పాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు జూన్ 4వ తేదీ పండుగ దినమని, ఆరోజు రాష్ట్ర ప్రజలంతా సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న, కరప మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతిరావు, కొజునెర్రహ్మ,లోవరాజు, గేసాల శ్రీనివాస్, మార్కండేయులు, దొరబాబు, గుమ్మల వీరబాబు,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జాబ్ మేళాలో 10 మందికి ఉద్యోగ అవకాశం

– కంపెనీ ప్రతినిధులుచే నియామక పత్రాలు అందజేత



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం రామచంద్రపురం లోని ఉపాధి కార్యాలయంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత సత్యం వాసంశెట్టి పర్యవేక్షణలో నిర్వహించిన జాబ్ మేళాలో 10 మంది ఎంపిక అయ్యారు.ఇందులో డెక్కన్ ఫైన్ కెమికల్స్–6, కోజెంట్–3,మెక్వాన్ –1 వెరసి మొత్తం 10 మంది ఎంపిక అయ్యారు.ఎంపికైనవారికి కంపెనీప్రతినిధులు మంగళ వారం ఉపాధి కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు. మంత్రివాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతివారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో పలు కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఉపాధి కల్పన నిరంతర ప్రక్రియగా సాగాలనేదే మంత్రి సుభాష్ అభిమతం. కంపెనీ ప్రతినిధులు జానీ, భాస్కర్, అలేఖ్య, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కంపెనీ హెచ్ఆర్ లకు, ఉపాధి కార్యాలయం వారికి, వాసంశెట్టి ఫౌండేషన్ కు ఉద్యోగ అవకాశం పొందిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన విద్యా సంవత్సర ప్రధాన మార్పులపై దృష్టి సాధించాలి



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత నూతన విద్యా సంవత్సరంలో అమలు కాబోతున్న ప్రధాన మార్పులపై దృష్టి సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షలీం భాష ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం సెకండరీ స్థాయి ఉపాధ్యాయులకు జిల్లా రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖ, సమగ్రశిక్ష సంయుక్తఆధ్వర్యంలో సెకండరీ స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు నియమి తులైన జిల్లా రిసోర్స్ పర్సన్స్ కు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ జి.మమ్మీ ప్రారంభించారన్నారు. శిక్షణలో నూతన విద్యా సంవత్సరంలో అమలు కాబోతున్న ప్రధాన మార్పులపై దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆన్సర్ బుక్స్, పరీక్షా విధానంలో చోటుచేసుకున్న మార్పులు, తరగతి గది బోధనలో వినియోగించాల్సిన టీచ్ టూల్స్, అబ్జర్వేషన్ పద్ధతులు, నూతన అకడమిక్ క్యాలెండర్ తదితర అంశాలపై శిక్షణ విశ్లేషణ కార్యక్రమాలు ఉంటాయన్నారు డీఈవో కోర్సు సంచాలకులుగా వ్యవహరిస్తారన్నారు.ఈశిక్షణా కార్యక్రమానికి ఇన్‌చార్జ్‌గా బి.హనుమంతరావు, కోర్స్ కోఆర్డినేటర్‌గా జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగుబ్బల సూర్యప్రకాశం పర్యవేక్షిస్తారన్నారు. సమగ్రశిక్ష అదనపు కోఆర్డినేటర్ జి.మమ్మీ మాట్లాడుతూ మధ్యాహ్న సమయంలో తరగతి గదుల్లో శిక్షణా ప్రాసెస్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సలీం భాషా నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన మార్పులపై ప్రత్యేక తరగతిని నిర్వహించారన్నారు. ఈశిక్షణలో ఉపాధ్యాయులు నూతన విద్యావిధానాలపైస్పష్టతపొందడంతో పాటు విద్యార్థులకు మరింతసమర్థవంతమైన బోధన అందించ గలుగుతారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకు లుగా ఎస్‌సిఈఆర్‌టి సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పవన్ రామ్, డైట్ లెక్చరర్ కే.కృష్ణసాయి పాల్గొన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి.వి.వి. సుబ్రహ్మణ్యం, ఎఎల్ఐఎస్‌సి కోఆర్డినేటర్ రమేష్, జిసిడివో ఎం.ఎ.కె.భీమారావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు విజయకుమారి మరియు స్టేట్ రిసోర్స్ పర్సన్స్‌లు పాల్గొన్నారు.